

8 లో...

## ఘనంగా ముగిసిన క్విస్ ఫెస్ట్ -2025

దేశ నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

వికసిత భారత్‌ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం: అధినేత కళ్యాణ్ చక్రవర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
సోమవారం 10 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# జిల్లా సమగ్రాభివృద్ధే అందరి లక్ష్యం

- సమన్వయంతో అధికార యంత్రాంగం పనిచేయాలి
- ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి
- వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లాలో సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధికి రూ.17 కోట్లు మంజూరు
- పేదల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట
- ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయస్వామి
- ప్రోటోకాల్ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం
- నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అత్యధిక ప్రాధాన్యత: మంత్రి గొట్టిపాటి రవికుమార్
- జిల్లా సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలను లేవనెత్తిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సభ్యులు






ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం ఈ దిశగా సమన్వయంతో ముందుకు వెళుతుందని అన్నారు. ఆదివారం పాత జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. మంత్రి స్వామితో పాటు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌ఆర్ గోపాల కృష్ణ, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, జడ్పీ సిఈఓ బి.చిరంజీవి పాల్గొన్నారు. అజెండాలోని అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

**సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధికి రూ.17 కోట్లు మంజూరు: మంత్రి స్వామి**

అనంతరం మంత్రి శ్రీబాల వీరాంజనేయ స్వామి మీడియాతో మాట్లాడుతూ విద్య, రహదారులు, భవనాలు, సంక్షేమం, పౌరసరఫరాలు, విద్యుత్ శాఖకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చించిన తీరును వివరించారు. విద్య విధానంలో దేశానికే మోడల్‌గా ఆంధ్రప్రదేశ్ గెలిచేలా మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్ దృష్టి సారించారని చెప్పారు. ఈ దిశగా నిపుణులతోనూ, ప్రజా ప్రతినిధులతోనూ ప్రత్యేకంగా చర్చిస్తున్నట్లు తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ప్రకాశం జిల్లాకు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతుల కోసం రూ.17 కోట్లను మంజూరు చేశామన్నారు. గత ప్రభుత్వం సరిగా దృష్టి సారించక పోవటం వలన కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాలేదని,

మిగతా 3లో

# బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

- మాదకద్రవ్యాలకు యువత బానిసలు కావొద్దు
- ఒంగోలులో రైజ్ కళాశాల, టెక్ బుల్ సంయుక్తంగా మారథాన్ 5కె రన్
- క్యాన్సర్‌పై అవగాహ ర్యాలీలో ఎమ్మెల్యే దామచర్ల, బీఎన్, కలెక్టర్ అన్సారియా
- ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి: ఎస్పీ ఏఆర్ దామోదర్





ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. క్యాన్సర్‌పై అవగాహన, మాదకద్రవ్యాల నివారణపై రైజ్ కృష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాల, టెక్ బుల్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులో మారథాన్ 5 కెఎం రన్ - 2025ను నిర్వహించారు. స్థానిక మినీ స్టేడియం వద్ద ప్రారంభమైన ఈ పరుగు మిరియాలపాలెం వద్ద యూ టర్న్ తీసుకొని మినీ స్టేడియం వద్ద ముగిసింది. ఈ పరుగులో విజేతలుగా నిలిచిన పురుషులు, మహిళలు మొదటి బహుమతి 20 వేలు, రెండో బహుమతి 15 వేలు, తృతీయ బహుమతి 10 వేలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ అందజేశారు. రైజ్ కాలేజీ ఎండి భరత్, టెక్ బుల్స్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, రైజ్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శిద్ధా హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహనతో పాటు మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ దిశగా ర్యాలీ ఏర్పాటు చేసిన నిర్వాహ కులను, ఇందులో పాల్గొన్న యువతను కలెక్టర్ అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ

మిగతా 8లో



# అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలి

- 20 ఏళ్లుగా కోర్టు వివాదంలో ఉన్న రోడ్డుకు మోక్షం
- డిజే చొరవతో రోడ్డు పనులకు శ్రీకారం
- కొత్త కూరగాయల మార్కెట్‌కి వెళ్లే రోడ్డుకు నిధులు మంజూరు
- రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కొత్త కూరగాయాల మార్కెట్‌లో పనులు ముమ్మరం చేయాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశించారు. గత ఇరువై ఏళ్ళు నుండి అసంబద్ధంగా ఉన్న కొత్త మార్కెట్ రోడ్డు పనులు ముమ్మరం అయ్యాయి. ప్రజలు ఇబ్బందిని గమనించిన ఎమ్మెల్యే ఆయా ప్రాంతంలో సిసి రోడ్డును మంజూరు చేశారు. జరుగుతున్న పనులకు ఆదివారం ఎమ్మెల్యే దామచర్ల పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు అసంపూర్తి వళ్ళ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అలాగే డివైడర్ రోడ్డు, ఎలక్ట్రికల్ షిఫ్టింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేసి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. రోడ్డుని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న నక్కల వాళ్ళు కూడా ఈ స్థలంను కాలి చేసి మీకు ఇచ్చిన చోట వ్యాపారం చేసుకొని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించవద్దు అన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో వృద్ధురాలి హత్య



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె పట్నం మూడో వార్డులో శనివారం అర్ధరాత్రి వృద్ధురాలు పసుపులేటి సరస్వతి (63) సంవత్సరాలు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోనే పీక కోసి అతి దారుణంగా హత్య చేసి పరార్ అయ్యారని సీఐ మల్లికార్జునరావు తెలిపారు. ఇరుగు పొరుగువారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగప్రవేశం చేసి వృద్ధురాలని హత్య చేసిన దుండగుల ఆచూకీ కోసం అన్వేషిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలిని హత్య చేయటం వెనుక కుట్ర దాగి ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్థం నిమిత్తం వృద్ధురాలి మృతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ప్రతి రైతుకు 14 అంకెల యూనిక్ ఐడి



నగరం, మేజర్‌న్యూస్ : వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేస్తున్నందున స్వంత భూమి గల రైతులందరికీ ప్రభుత్వం 14 అంకెలు గల యూనిక్ ఐడిని అందించనున్నారని మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతు ఈ గుర్తింపు నెంబరు కోసం తప్పనిసరిగా ఆయా రైతు భరోసా కేంద్రాల వద్ద నమోదు చేసికోవాలన్నారు. అలా చేయని రైతులకు ప్రభుత్వం వారు అందించే సంక్షేమ పథకాలైన పిఎం కిసాన్, రైతు భరోసా, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, యంత్ర పరికరాలు, రుణాలు మొదలైనవి నిలిచిపోతాయని హెచ్చరించారు. రైతులు తమకు చెందిన పట్టాదారు పాసు పుస్తకము లేదా 1బి, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతోపాటు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబరుతో రైతు భరోసా కేంద్రాల వద్ద అందజేయాలని రమేష్‌బాబు కోరారు.

## 75, 76 వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల బోర్డు, మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల సంఘం ముఖ్య సభ్యుల సమావేశం బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ అధ్యక్షులు గుండూరి వీరబ్రహ్మం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 75,76 వార్షికోత్సవం 13.04.2025 న జరుగు కార్యక్రమ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి కొలగాని సత్యనారాయణ, కత్తి శ్రీనివాసరావు, నరహరి దుర్గాప్రసాద్, డాక్టర్ పిసి సాయిబాబు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఖాజా ఖాన్, సీతారాం కుమార్, గంట శివశంకర్, డాక్టర్ పి వి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎడ్యుకేషన్ మెరిట్ కాలర్ షిప్ (ఈ ఈ ఎం టి) రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆన్లైన్ టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో మొదటి స్థానం సాధించిన నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని మన్నేం భాగ్యశ్రీ రేఖకి శనివారం విజయవాడలో జరిగిన బహుమతి కార్యక్రమంలో ఆమెకు బహుమతి అందించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని స్కూళ్ల ఆన్లైన్ పరీక్షలో పాల్గొనగా అది ఒక్క నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ కి దక్కిందని ఆన్లైన్ పరీక్షలో క్వాలిఫై అయినా మన్నెం భాగ్యశ్రీ రేఖకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలపర్తి శ్రీమన్నారాయణ విద్యార్థిని అభినందించి చిరుకానుక అందజేశారు.

# మాజీ సైనికుల సాధారణ సమావేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం విజయ లక్ష్మీ పురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ ట్రెజరర్ పువ్వాడ యల్లమంద ఖర్చులు, జమాలు, నిల్వలు గురించి వివరించారు. అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల సంఘాల మద్దతుతో ఏర్పడబోతున్న వన్ స్టేట్ వన్ అసోసియేషన్ యొక్క ప్రాముఖ్యతను ఎన్నిక ద్వారా పటిష్టమైన రాష్ట్ర కమిటీ ఏర్పాటు యొక్క ఆవశ్యకతను వివరించారు. తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం హైదరాబాద్ లో ఉండవలసి రావటం వలన అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బాధ్యతలకు రాజీనామా చేసిన సయ్యద్ అఖిల్ స్థానాన్ని భర్తీ చేయుటకు ఎన్నిక జరపాలని నిర్ణయించగా, సభ్యులు అం దరూ ఏకగ్రీవంగా సీనియర్ మాజీ సైనికులు షేక్ కరిముల్లా ను జనరల్ సెక్రటరీ గా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా బాపట్ల అసోసియేషన్ కు ముఖ్య సలహాదారులు గా సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, షేక్ నిజాముద్దీన్ లను నియమించినట్లు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బసీవి రెడ్డి, రుక్మాధర రావు, పీట సారథి,గోపీకృష్ణ, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# సప్తస్వర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కోటిరాజ్ సంతాప సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జమేదార్ పేట లో సప్తస్వర సంగీత కళాశాలను స్థాపించి శాస్త్రీయ సంగీత ప్రచారం కోసం అహర్నిశలు పరితపించిన విదుషీమణి కోటి రాజ్ (88) అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన కోటి రాజ్ సంతాప సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు.ఎందరో సంగీతాభిలాషులకు ఆమె ఉచితంగా సంగీత శిక్షణ ఇచ్చారని అన్నారు. ప్రముఖ రచయిత వెంకు సనాతని మాట్లాడుతూ కోటి రాజ్ ఎందరో కళాకారులకు గుప్త దానాలు చేసి ఆదుకున్న దయాగుణ సంపన్నురాలని ప్రశంసించారు. ప్రముఖ రంగస్థల,సినీ నటులు ఏడుకొండలు మాట్లాడుతూ కోటి రాజ్ ఎంత గొప్ప ప్రజ్ఞావంతురాలైననూ చాలా నిరాడంబరంగా నిగర్వంగా ఉండేవారన్నారు. ప్రముఖ హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జిలాని మాట్లాడుతూ కోటి రాజ్ పి లీల, పి సుశీల, లతా మంగేష్కర్ వంటి మహామహులతో కలసి పాటలు పాడారని తెలియజేశారు. ప్రముఖ రచయిత మన్నే శ్రీనివాసరావు మాట్లాడుతూ కోటి రాజ్ మల్లీశ్వరి, బహుత్ దిన్ హుయే (హిందీ) వంటి చిత్రాలలో పాటలు పాడారన్నారు. ఈ సభలో కస్తూరి శ్రీనివాసరావు,ఆదం షఫీ, శివశంకర్, సురేష్, కృష్ణ, తదితరులు కోటిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# విద్యార్థి బంగారు భవిష్యత్తుకు పదో తరగతి విద్య పునాదిరాయి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతోఆదివారం నాడు గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని గిరిజన గురుకుల బాలికల సంక్షేమ వసతి గృహంలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి నులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు వేణు గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకూ పదవతరగతి విద్య పునాది రాయి విద్యార్థినులు చక్కని క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ చిన్నతనం నుంచి సేవా భావం అలవర్చుకోవాలన్నారు. వసతి గృహ ప్రిన్సిపల్ రామయ్య మాట్లాడుతూ యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ సభ్యుల సొంత నిధులతో విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో యువ ప్రగతి పథం స్వచ్ఛందసంస్థ సభ్యులు రత్నం, శ్రీనివాసులు సిద్ధయ్య, కాశయ్య, నాగరాజు భార్గవ్, శ్రీనివాస, రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, స్థానికులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పూణేలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, డైనమిక్ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం రాత్రి పూణే నగరంలో మండల జనసేన నాయకులు గుడంశెట్టి రవికుమార్, టిడిపి యువనేత ఆర్.కె.వలి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన టీడీపీ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు సమకూర్చిన కేకును నాయకులు అభిమానుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి భవిష్యత్తులో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఎమ్మెల్యే ఉగ్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడంశెట్టి రవికుమార్, ఆర్.కె.వలి, కామనబోయిన శ్రీనివాస్, చిన్నా, వీరు, రమేష్, వై.వెంకటేష్, బత్తుల బోసు, టి.ప్రసాద్, శుభం, తదితరులు, పలువురు అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షులుగా వాకా



రేపల్లే, మేజర్‌న్యూస్: పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులుగా వాకా శివరాం ప్రసాద్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బాపట్ల జిల్లా పార్టీ ఆర్ ఓ య డ్లపాటి స్వరూపారాణి చేతుల మీదగా పట్టణ అధ్యక్షునిగా ఎన్నిక కాబడిన వాకాశివరాం ప్రసాద్ నియామక పత్రం అందుకున్నారు, ఈ సందర్భం గా వాకా మాట్లాడుతూ పట్టణ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఏఆర్ఓ రాంపల్లి జగన్నాథ శాస్త్రి రేపల్లె పట్టణ ఆర్ఓ కొలగాని సునీత పట్టణ మాజీ అధ్యక్షుడు అన్నం సాయి వరప్రసాద్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మోర్ల కృష్ణ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు పిన్ని సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో చదవడం నాకిష్టం



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులు చదవటం నాకిష్టం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న దినపత్రికలు, వార పత్రికలు, కథల పుస్తకాలు, చరిత్రకారుల పుస్తకాలు విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చక్కగా చదువుకున్నట్లు గ్రంథాలయ నిర్వాహకులు జి.వర్ధన రాజు తెలిపారు.

## శివారెడ్డిని సన్మానించిన డివైఎఫ్ఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఖోఖో క్రీడలో తొలి వరల్డ్ కప్‌లో తన ప్రతిభను చూపి భారతదేశానికి కప్‌ని తీసుకొచ్చి గోల్డ్ మెడల్ సాధించిన ఖో ఖో వరల్డ్ కప్ విజేత శివారెడ్డినీ ఆయన స్వగ్రామం ఈదరలో ఆదివారం అభినందించి, కుటుంబ సభ్యులనీ డి.వై.ఎఫ్.ఐ నాయకులు కేవీ పిచ్చయ్య, ఆర్‌జెసి పాల్, షేక్ నాయబ్ రసూల్, నాగేశ్వర రావు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడారంగంలో యువత చురుగ్గా పాల్గొంటున్నారని ప్రపంచ కప్ తీసుకురావడంలో ప్రధమ పాత్ర పోషించిన ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన వ్యక్తి శివారెడ్డి కావడం మంచి అంశమని ఇలాంటి క్రీడాకారులు ఉండటం వలన దేశానికి మంచి పేరు తీసుకురావడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడాకారులని ప్రోత్సహించాలని, అదేవిధంగా ప్రభుత్వాలు కూడా క్రీడల్ని క్రీడాకారుల్ని ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి శివారెడ్డిని వారి కుటుంబ సభ్యులని డివైఎఫ్ఐ నాయకులు అభినందించారు.






# జిల్లా సమగ్రాభివృద్ధే అందరి లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** వాటిని రప్పించడంపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. గత రెండు రోజులుగా ఢిల్లీలో కేంద్ర మంత్రితో ఆయా అంశాలపై చర్చించినట్లు చెప్పారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఎవరైనా ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేయకుండా దొంగ లెక్కలు చెప్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.

**ప్రోటోకాల్ సమస్య రాకుండా చూస్తాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్**

మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హాస్టల్ మరమ్మతులు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. రోడ్ల మరమ్మతులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపైనా చర్చించామన్నారు. కొన్నిచోట్ల ప్రోటోకాల్ సమస్య ఎదుర్కొన్నట్లు కొందరు సభ్యులు చెప్పారని, అలాంటి పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.

**పాఠశాల్లో మౌళిక వసతులను పెంచాలి: ఎమ్మెల్యేలు తాటిపర్తి, బూచేపల్లి**

ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంచాలని, నాడు - నేడు పథకం కింద గతంలో చేపట్టిన పనుల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేయాలని అన్నారు.

**నాడు-నేడు అవకతవకలపై విచారణ చేపట్టాలి: ఎమ్మెల్యే ఉగ్ర**

కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నాడు-నేడు పనుల్లో అవకతవకలపైనా విచారణ చేయించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో స్కూల్స్లో పెట్టిన ఆర్వోప్లాంట్లు పనిచేయటం లేదన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్. విజయకుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు మాట్లాడుతూ కరేడులో బి.సి బాలికలకు హాస్టల్ నిర్మాణాన్ని పూర్తి చేయలని కోరారు.

**పెండింగ్ రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పూర్తికాని రోడ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రులు రవికుమార్, స్వామి ఆదేశించారు. బెంగళూరు, విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా హెవీ వెహికల్స్ తిరగటం వలన అంతర్గత రోడ్లు దెబ్బతింటున్నాయని చెప్పారు. దీనిపై మంత్రి రవికుమార్ స్పందిస్తూ పరిమితికి మించి లోడుతో వెళ్లకుండా చూడాలని, అదేవిధంగా హెవీ వెహికల్స్ వెళ్లేందుకు నిర్దిష్టంగా కొన్ని మార్గాలను గుర్తించి ఆ రోడ్ల నిర్వహణ బాధ్యతను కూడా సదరు కాంట్రాక్టు సంస్థకు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు చెప్పారు. ఎర్రగొండపాలెం శాసనసభ్యులు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం, పుల్లలచెరువు వెళ్లే రోడ్లు కూడా అధ్వానంగా ఉన్నాయని, ఈ నిర్మాణ పనుల పైనా దృష్టి పెట్టాలని కోరారు.

**రోడ్డు మరమ్మతులు చేపట్టాలి: ఎమ్మెల్యే జనార్ధన్**

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ కిమ్స్ ఆసుపత్రి నుంచి ఒంగోలు నగరంలోకి వచ్చే మార్గంలో ప్యాచ్ హెూల్స్ ఎక్కువగా ఉన్నాయని, వీటిని సత్వరమే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**మద్దిపూడి నుంచి పొదిలి వెళ్లే రోడ్డు దెబ్బతింది: దామచర్ల సత్య**

మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ మద్దిపూడి నుంచి పొదిలి వెళ్లే రోడ్డు కూడా దెబ్బతిందని, దీనివల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

**బీసీ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరింది: ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ అల్లి నగర్లోని బీసీ హాస్టల్ భవనం శిథిలావస్థకు చేరిందని, సమీపంలోని పాఠశాలలో అదనపు తరగతి గదిలోకి విద్యార్థులను తరలించే విషయాన్ని పరిశీలించాలని కోరారు.

**మినరల్ ఫండ్స్ వినియోగానికి ప్రాధాన్యం ఇవ్వాలి: ఎమ్మెల్యే బీఎన్**

సంతనూతలపాడు శాసనసభ్యులు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టల్ నిర్మాణానికి మినరల్ ఫండ్స్ వినియోగానికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

**సాంకేతిక సమస్యలకు పరిష్కారం**

దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందే విషయంలో లబ్ధిదారులకు సాంకేతిక సమస్యలు ఎదురైతే సత్వరమే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి స్వామి అధికారులకు స్పష్టం చేశారు. దర్శి శాసనసభ్యులు మాట్లాడుతూ రేషన్ షాపుల నిర్వాహకులు తప్పు చేస్తే చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా అధికారులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెడుతున్నట్లు వ్యాఖ్యానించారు. ఇలాంటి ఉదంతాలపై దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

**సూర్యఘర్పై విస్తృత అవగాహన**

నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి రవికుమార్ చెప్పారు. రైతులకు నిరంతరాయంగా తొమ్మిది గంటలు సరఫరా చేస్తున్నామన్నారు. ట్రాన్స్ఫార్మర్లను దొంగతనం చేస్తున్న వారితోపాటు వాటిని కొనుగోలు చేసే వారి పైనా కేసులు పెట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సూర్య ఘర్ పథకంలో భాగంగా సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి చెప్పారు. దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో దెబ్బతిన్న విద్యుత్తు స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయటానికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా గత నెల రెండో తేదీన జరిగిన జిల్లా ప్రజాపరిషత్ 7 స్థాయీ సంఘాల సమావేశంలో చేసిన తీర్మానాలను సర్వసభ్య సమావేశంలో ఆమోదించారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా పరిషత్తుకు రూ.768,33,59,019 అంచనాతో బడ్జెట్ ప్రతిపాదనలను సీఈవో చిరంజీవి ప్రతిపాదించారు. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్కు కూడా ఈ సమావేశంలో ఆమోదం లభించింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, చీరాల శాసనసభ్యులు ఎం. మాల కొండయ్య, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.









## ఘనంగా పబ్బిశెట్టి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ




ఒంగోలు, మేజర్న్యూస్:నగరంలోని మల్లయ్య లింగం భవనం ఆవరణలో ఆదివారం కళామిత్రమండలి సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖకవి, విశ్రాంత హిందీ అధ్యాపకులు, 'సాహిత్యరత్న' పబ్బశెట్టి వెంకటేశ్వర్లు సంస్మరణసభ జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభకు కళామిత్రమండలి( తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే వయస్సుతో సంబంధం లేకుండా రచనలు చేయడం పెద్ద కష్టమేమీ కాదని నిరూపించిన వ్యక్తి పబ్బశెట్టి వెంకటేశ్వర్లు అని గుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ వృత్తి రీత్యా హిందీ లెక్చరర్ అయినప్పటికీ చక్కటి తెలుగులో వసుధశతకం, పసిడి పలుకులు,వనగోపాలుడు( నాటిక), మానసబోధ, భక్తి గీతాలు, అమృత వాక్కులను పలు గ్రంథాలను రచించారని తెలిపారు. మరొక అతిథిగా పాల్గొన్న నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు శ్రీమతి తేళ్ళ అరుణ మాట్లాడుతూ అమ్మభాషపట్ల మమతానురాగాలను చూపిస్తూ, దైవభక్తి, దేశభక్తి,మాతృభాషానురక్తి కలిగేలా రచనలు చేయడం ఆయన విశిష్టతని తెలిపారు.

## రాష్ట్రస్థాయి లుసీడా చేతిరాత పోటీలో ప్రైజి వందనకి తృతీయ బహుమతి




మార్టూరు, మేజర్న్యూస్: గుంటూరులో హిందూ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు రాష్ట్రస్థాయి లుసీడా చేతిరాత పోటీలు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామ్మోహన్ (లుసిడా మాస్టర్) ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ చేతిరాత పోటీలలో రాష్ట్రం నలు మూలల నుండి వివిధ విభాగాలలో దాదాపు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు బాపట్ల జిల్లా నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు. లెవెల్-4 సీనియర్ విద్యార్థుల విభాగంలో మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి సి సెక్షన్ విద్యార్థిని జంధ్రాజుపల్లి ప్రైజీ వందన మూడో బహుమతి రూ.1000లు నగదు బహుమతిని గెలుచుకుంది. బాపట్ల జిల్లా నుండి ప్రైజీ వందన మాత్రమే బహుమతిని గెలుచుకుంది. ఈ సందర్భంగా ప్రైజీ వందనను, ఆ విద్యార్థికి శిక్షణ ఇచ్చిన సూరవరపుపల్లి నందు ఎస్జీటీగా పనిచేయుచున్న మాలంపాటి శారద టీచర్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూత్ మెర్సీ జాయ్, ఉపాధ్యాయులు తుర్లపాటి శ్రీనివాసు, శేషగిరిరావు, అన్నం శ్రీనివాసరావు, అడిగోప్పల శ్రీనివాసరావు, కరిముల్లా, ఆంజనేయులు, లక్ష్మీ రాజ్యం, రమా దుర్గ, చట్టి శ్రీనివాసరావు ప్రశంసించి అభినందనలు అందజేశారు.

## రోడ్ సేఫ్టీ రూల్స్ తప్పక పాటించాలి

### ఒంగోల్ డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు




మద్దిపాడు, మేజర్న్యూస్: వ్యతిరేక దిశలో ప్రయాణం చేయడం, వాహనాలను నడుపుట ద్వారా ప్రమాదాలు కొనితెచ్చుకునే పరిస్థితి ఉంటుందని ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం కోష్టాలు సెంటర్ వద్ద, వెల్లంపల్లి చిన్న బ్రిడ్జి వద్ద, రాచవారి పాలెం జంక్షన్ వద్ద, గ్రోత్ సెంటర్ వద్ద వ్యతిరేక దిశలో వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్థానిక ఎస్సై బి.శివరామయ్య తమ సిబ్బందితో పాటు ప్రధాన కూడలి వద్ద వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తూ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి శ్రీనివాసరావు ఆయా ప్రమాద కూడలిలను పరిశీలించి స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం వెల్లంపల్లి తాళ్లూరు రోడ్లోని జె.ఎం.ఆర్ సినిమా హాలు పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పాటించవలసిన నియమ నిబంధన గురించి డి.ఎస్.పి వివరించారు. వీరి వెంట స్థానిక ఎస్సై బి.శివరామయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




# సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆపన్నహస్తం

## డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపన్న హస్తం అందిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 41మందికి రూ.43 లక్షల విలువైన చెక్కులు, 8 లక్షల విలువైన ఎల్.వో.సి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం.ఆర్.ఎఫ్‌తో పేదలకు చంద్రబాబు నాయుడు ఆపన్న హస్తం అందిస్తున్నారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో వైద్య రంగాన్ని నాశనం చేశారు. జగన్‌ని కుటుంబ సభ్యులు, సొంత పార్టీ నేతలే నమ్మడం లేదు. అందుకే నేతలంతా వైసీపీని వీడుతున్నారు. జగన్ మాత్రం మళ్ళీ ముఖ్యమంత్రి అవుతానంటూ పగటి కలలు కంటున్నారు. వైసీపీ పని అయిపోయింది. రానున్న రోజుల్లో వైసీపీ కార్యాలయాలకు టూ లెట్ బోర్డులు పెట్టడం ఖాయం. గత ఎన్నికల్లో ప్రజలు తనకు 11 సీట్లు ఎందుకిచ్చారో 11 నిమిషాలైనా జగన్ ఆత్మ విమర్శ చేసుకోవాలి. ఈ దేశంలో సిద్ధాంతాలు, విలువలు లేని ఏకైక రాజకీయ పార్టీ వైసీపీనేని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఖోఖో వరల్డ్ కప్ విజేతను అభినందించిన గొట్టిపాటి లక్ష్మీ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని క్రీడాకారులకు, క్రీడలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నట్లు దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని ఈదర గ్రామానికి చెందిన పోతిరెడ్డి శివారెడ్డి ఖోఖో ప్రపంచ కప్ సాధించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విషయం తెలిసిందే. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్‌లు ప్రపంచ కప్ విజేత శివారెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు సీదా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందించాలి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కార్పొరేట్ పాఠశాలలకు ధీ టుగా ప్రభుత్వ పాఠశాలల లో విద్యా ప్రమాణాల పెంపు కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఎమ్మెల్యే ఆనందబాబు ఆదేశించారు.ఆదివారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సమా యత్త పరచాలని,పదిలో ఉత్తీర్ణతా శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. పాఠశాలల్లో వసతులు కల్పనకు తీసుకోవాల్సిన చర్యలను



గుర్తించి తెలియపరచాలన్నారు. కార్యక్రమం లో ఐదు మండలాల మండల విద్యాశాఖ అధికారులు ఎన్ దేవరాజ్ (భట్టిప్రోలు),వెంకటేశ్వర్లు(వేమూరు), జ్యోతి (కొల్లూరు), రమేష్(అమృతలూరు), చలపతిరావు (చుండూరు)లు పాల్గొన్నారు.

# కల్యాణ మండపం శంకుస్థాపనలో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముంతా వారిసెంటర్లో ఎన్‌వి ఎస్‌ఎస్‌జెఆర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపము ఆధునికరణ పనులు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పనులకు చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల ముంతవారిసెంటర్ ప్రాంతానికి ఈ కళ్యాణి మండపం తలమానికంగా ఉందని చెప్పారు. ఆనాటి కాలంలో పూర్వీకులచే నిర్మించబడిన ఇటువంటి నిర్మాణాలను నిర్మాణాలను పదిల పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు



గజవల్లి శ్రీనివాసరావు, కౌన్సిలర్ పొత్తూరు సుబ్బయ్య, గుంటూరు మాధవరావు, మాణిక్యాలరావు, రమేష్, తడవర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ దామోదర్ ఆకస్మిక తనిఖీ


జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తొలుత పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గదులను పరిశీలించారు. ఈ స్టేషన్లో ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని సింగరాయకొండ సిఐ హజరతయ్యా అడిగి తెలుసుకున్నారు పెండింగ్లో కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు కేసులు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కారం చేయమన్నారు. ప్రజలు పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేటప్పుడు ప్రజలకు నమ్మకం కలిగే విధంగా విధులు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. దొంగతనాలు జరగకుండా అరికట్టేందుకు ప్రణాళిక సిద్ధం




చేసుకోవాలన్నారు పేకాట కోడిపందాలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధతో మార్గాన్ని ఎన్నుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డులు పనితీరు బాగుందని జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్రను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# దేశానికే గర్వకారణం శివారెడ్డి: మంత్రి గొట్టిపాటి

దర్శి, మేజర్‌న్యూస్: దేశానికే గర్వకారణం ఖోఖో క్రీడాకారుడు పోతిరెడ్డి శివారెడ్డి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. జనవరి 19వ తేదీన ఢిల్లీలో జరిగిన ఖోఖో వరల్డ్ కప్‌లో ఏపీ, తెలంగాణ నుంచి ఇండియా టీమ్‌కు ఎంపిక కావడమే కాకుండా తన అద్భుత ఆట తీరుతో,ఆ పోటీల్లో బెస్ట్ ప్లేయర్‌గా నిలిచి, తొలిసారిగా గోల్డ్ మెడల్ గెల్చుకున్న మన తెలుగు తేజం పోతిరెడ్డి శివారెడ్డి, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డిని మంత్రి గొట్టిపాటి అభినందించారు. చిలకలూరిపేటలోని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంగులూరు ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీలో కోచ్ సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఇండియా టీమ్ తరపున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అద్భుతంగా



రాణిస్తున్న యువ క్రీడాకారుడు పోతిరెడ్డి శివారెడ్డికి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందనలు తెలిపారు. మున్ముందు ఏ సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని మున్ముందు యువక్రీడాకారుడు శివారెడ్డి మరింతగా రాణించి ఖోఖోలో దేశానికి, రాష్ట్రానికి, కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు.

# గ్రామాల్లో కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి కృషి: ఎమ్మెల్యే

ఉలవపాడు, మేజర్‌న్యూస్: నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా అన్ని గ్రామాల్లో కనెక్టివిటీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని ఆత్మకూరు పంచాయతీలోని కుమ్మరపాలెం రోడ్డు నుంచి ఉలవపాడు పంచాయతీలోని కొల్లూరుపాడు ఎస్సీ కాలనీ వరకు 50 లక్షల రూపాయలతో నూతన బిటీ రోడ్డుకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో 15 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని రెండో విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న కనెక్టివిటీ రోడ్లను పూర్తి చేసి ప్రజలకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికలు రూపొందించామని ఇందులో భాగంగానే రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలు ఎంతో నమ్మకంతో 2024లో జరిగిన ఎన్నికల్లో పార్టీని గెలిపించారని దానికి అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్



ప్రజల ఆశలను ఆకాంక్ష లను నెరవేర్చేందుకు ఎంతో ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామ సర్పంచ్ నాళం గోవిందమ్మ, ఆత్మకూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బెల్లం కృష్ణమోహన్, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి మద్దసాని మహేంద్ర, పార్టీ నాయకులు అమరనేని శ్రీహరిరావు, అమరనేని రాములు, హనుమంతరావు, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# టిటిడి కల్యాణ మండపం ప్రారంభమెప్పుడు?

- నిర్మాణం జరిగి సుమారు పన్నెండు సంవత్సరాలు
- ఉపయోగంలో తీసుకురావాలని ఎమ్మెల్యే ఉగ్రకు వినతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానం సమీపంలో కోవిలంపాడు మిట్టపాలెం గ్రామాలమధ్య తిరుమల తిరుపతి దేవస్థానం అధ్వర్యంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సుమారు 12సంవత్సరాల క్రితం టిటిడి కళ్యాణమండపం మంజూరు చేయించి పనులు పూర్తిచేసుకున్నా ప్రారంభానికి నోచుకోనివైనంపై పలువురు విస్మయం వ్యక్తంచేస్తూ త్వరితగతిన మరమ్మతులు చేసి అందుబాటులో తీసుకురావాలని కోరుతున్నారు. ముఖ్యంగా పవిత్ర పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం దగ్గర వివాహ శుభకార్యక్రమాలకు కళ్యాణమండపం సరైన వసతులులేక పలువురు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దృష్టికి మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తీసుకురాగా ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం వారితో మాట్లాడి టి.టి.డి కళ్యాణమండపం మంజూరు చేయించి ఉగ్ర శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.



అనంతరం గెలిచిన శాసనసభ్యులు టిటిడి కళ్యాణ మండపం ప్రారంభానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా కనీసం అటువైపు దృష్టిపెట్టిన దాఖలాలులేవు. ఇటీవల ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఉగ్రనరసింహారెడ్డి విజయం సాధించి రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టిటిడి కళ్యాణ మండపం ప్రారంభిస్తారని పలువురు ఎదురు చూస్తున్నారు. నారాయణస్వామి దేవస్థానం దగ్గర వివాహాలకు సరైన వసతులు లేకపోవడం మండలంలోని పలుగ్రామాలకు చెందినవారు ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు వర్షాలకు వివాహాలు చేసుకునేవారు ఇబ్బందులు పడుతున్నట్లు త్వరితగతిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకశ్రద్ధతో సంబంధిత ప్రభుత్వ పెద్దలు అధికారులతో మాట్లాడి ప్రారంభించడానికి చర్యలు తీసుకుని టిటిడి కళ్యాణ మండపం ప్రారంభించి ఉపయోగంలో తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే ఉగ్రను పలువురు కోరుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కృష్ణకిషోర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ కుసుమ హరనాథ ఆలయ ప్రాంగణంలో పట్టణానికి చెందిన న్యాయవాది శివపురం నాగేంద్ర బాబు కుమారుడు చి.వెంకట నాగ కార్తీక్, యామిని ప్రవల్లికల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు 'ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి' ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాలుగుళ్ళ శేషశయనారెడ్డి, ఉదయగిరి మల్లిఖార్జున రావు, భూపని వెంకటేశ్వర రావు, టీడీపీ నాయకులు



దమ్మాల జనార్దన్ రావు, మానం ప్రభాకర్ రెడ్డి, పసుపులేటి శ్రీనివాసులు, బొర్రా రాఘవేంద్ర యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





# గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రారంభం

## విభాగాలను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో ప్రైవేట్ వైద్యశాలలను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం చీరాలలో 100పడకలతో నూతనంగా నిర్మించిన గోరంట్ల సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ను ఎమ్మెల్యే మాలకొండయ్యతో కలసి మంత్రి ప్రారంభించారు. అయితే తొలిసారి మంత్రి చీరాలలో పర్యటించడంతో నియోజకవర్గంలోని కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. సందర్భంగా మంత్రి రవి కుమార్ మాట్లాడుతూ వైద్యం అందక రాష్ట్రంలో ఏ ఒక్క మరణం ఉండకూడదనే ఆలోచనతో వైద్య సేవలలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులు తెస్తుందన్నారు. దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా సీఎంఆర్ ఎఫ్ ద్వారా కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేస్తూ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. పేదవాడు వరంగా భావించే ఆరోగ్యశ్రీ సేవలను సైతం గత వైసీపీ ప్రభుత్వం అనారోగ్యంపాలు చేసిందని మంత్రి అన్నారు. అయితే వైసిపి అసమర్ధత గతంలో పెండింగ్లో ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిలను కూడా త్వరలో ప్రభుత్వం చెల్లించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. బాపట్ల జిల్లాలో తొలిసారిగా 100 పడకలు హాస్పిటల్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. చక్కటి వైద్య సేవల నుంచి మంచి పేరును సొంతం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ గోరంట్ల రాజేష్, డాక్టర్ నన్నపనేని శ్రావణి, డాక్టర్ కెవి సుబ్బారావు, డాక్టర్ ఎస్. శ్రీజ, డాక్టర్ గోరంట్ల కృష్ణ చైతన్య, డాక్టర్ ప్రీతి మేడికొండ, చీరాలడీఎస్పీ మహమ్మద్ మోయిన్, చీరాల వన్ టౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు, కూటమి నాయకులు గజవల్లి శ్రీనివాసరావు,కౌతవరపు జనార్దన్‌రావు, గుమ్మడి యేసు రత్నం, గూడూరు శివరాంప్రసాద్, తడవర్తి చంద్ర శేఖర్,వివిధ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలేరమ్మతల్లి ఆలయంలో సత్య పూజలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మూలగుంట పాడు పంచాయతీ పరిధిలోని పోలేరమ్మ దేవస్థానంలో ఆదివారం పోలేరమ్మ తల్లి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. దేవాలయాలు అభివృద్ధికి తమ కుటుంబం ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా దేవస్థానం ఈవోతో చరవాణి ద్వారా మాట్లాడి అభివృద్ధికి చేపట్టాలిసిన ప్రణాళికలును సిద్ధం చేయాలని కోరారు. సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయించుటకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు



సన్నీ బోయిన శ్రీనివాసులు నాయుడు, టౌన్ అధ్యక్షులు కూనపురెడ్డి సుబ్బారావు, టిడిపి నాయకులు నరాల సుధాకర్ చిగురుపాటి గిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని చౌక్ సెంటర్లో నిన్న ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో గత 27 సంవత్సరాల తర్వాత మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఉన్న విశ్వాసంకు గెలుపుకు నాంది ఆదివారం గిద్దలూరు నియోజవర్గంలోని కంభం మండలం బిజెపి అధ్యక్షుడు బాదం కిషోర్ అధ్యక్షతన కంభం చౌక్ సెంటర్లో ఢిల్లి విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బాదం మనోహర్, పల్లెం శ్రీనివాసులు మాట్లాడుతు దేశం కోసం మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దేశం కోసం దేశఅభివృద్ధికోసం చేపట్టిన వివిధ



రకాల పథకాలను దేశ ప్రజల సంక్షేమం కోసం దేశ రక్షణ కోసం చేపట్టిన పథకాలను అర్థం చేసుకొని ఢిల్లి ప్రజలు మన బీజేపీకి మద్దతు తెలిపి అఖండ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం**
**రూ.3.51 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో మౌళిక వసతుల కల్పన మరియు అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రిగా ఈనెల 15వ తేదిన కందుకూరు నియోజకవర్గం విచ్చేయుచున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. కందుకూరు నియో జకవర్గంలోని పలు గ్రామాల్లో ఆదివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో నూతన రోడ్ల శంకుస్థాపన ప్రారంభో త్సవంలో ఆయన పాల్గొన్నారు. కందుకూరు మండలం కొండముడు సుపాలెం గ్రామంలో సచివాలయం వద్ద కె.జి.టి రోడ్డు నుండి ఎస్సీ కాలనీ వరకు 70లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన బిటి రోడ్డు మరియు సైడ్ కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.వలేటివారిపాలెం మండలం కలవళ్ల గ్రామంలో రూ.31.06లక్షలతో నూతనంగా నిర్మించిన 2గోకులం షెడ్లు, నూతన సి.సి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రూ.2.00కోట్లు నిధులతో కలవల్ల గ్రామంలోని సచివాలయం వద్ద నుండి లింగసముద్రం మండలం వి.ఆర్‌కోట వరకు నూతనంగా నిర్మిస్తున్న బి.టిరోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉలవపాడు మండలం ఆత్మకూరు పంచాయతీలోని కుమ్మరిపాలెం రోడ్డు నుంచి ఉలవపాడు పంచాయతీలోని కొల్లూరు గ్రామం ఎస్సీ కాలనీ వరకు రూ.50లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన బి.టీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొదటగా నియోజకవర్గంలో 15కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, అదేవిధంగా రెండో విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఉన్న కనెక్టివిటీ రోడ్లను పూర్తి చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించామని దానిలో భాగంగానే ఈ నూతన బి.టి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెలియ జేశారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో రోడ్లు సైడ్ కాలువల ను ప్రాధాన్యత క్రమంలో తప్పకుండా నిర్మిస్తామని ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నర సింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదాల రవికుమార్, గోంది నరసింగరావు, సర్పంచ్ తుమ్మా కోటేశ్వరమ్మ, పోడపాటి మహేష్, సోమినేని కొండలరావు, మోదేపల్లి నారాయణ, వంకాయలపాటి మాల్యాద్రి, బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు సర్పంచ్ నాళం గోవిందమ్మ మండలాల్లో అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు కూటమి నేతలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించిన నివేదిత హైస్కూల్ విద్యార్థి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఐఎఫ్ఎస్ఓ పోటీ పరీక్షలో మండలంలోని నివేదిత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి నర్రా జ్ఞానదీప్ ప్రథమ బహుమతి సాధించాడని పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌బాబు, అకాడమిక్ డైరెక్టర్ వై.సుబ్బరామిరెడ్డి అన్నారు. హైదరాబాదులో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఐఎఫ్ ఎస్ఓ లెవెల్ మూడు పోటీ పరీక్షలో నివేదిత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి నర్రా జ్ఞాన దీప్ ప్రథమ బహుమతిని సాధించాడు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఒలంపియాడ్, స్పార్క్ ప్రోగ్రామ్స్, స్టేట్ సిలబస్‌లలో జరిపే సిడిఎఫ్ ఆబ్జెక్టివ్‌టెస్ట్‌లలో మంచి పట్టు సాధించడం వలన నివేదిత పాఠశాల విద్యార్థి నర్రా జ్ఞానదీప్ ఈ విజయాన్ని సాధించాడని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన నర్రా జ్ఞాన దీప్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ పి.సుధాకర్, అకాడమిక్ డైరెక్టర్ వై.సుబ్బ రామిరెడ్డి అభినందించారు. ఉత్తమశిక్షణ నిచ్చిన ఉపా ధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందించారు. తమ ప్రయత్నానికి సహాయ సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.




## సిఐ సురేష్‌కుమార్‌కు అభినందనలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ కు అభినందనలు తెలిపిన ఉద్యోగ సంఘ నాయకులు సురేష్ కుమార్ గిద్దలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాచర్ల గేటు దగ్గర సమస్యగా ఉన్న ట్రాఫిక్ నియంత్రణ, తరచుగా దొంగతనాలు జరుగుతున్న పట్టణ వీధులలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, మిస్సింగ్ కేసులను ఛేదించడంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో, కాలేజీ, పాఠశాల విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడంలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఉద్యోగ సంఘ నాయకులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య, ఓ.వెంకటయ్య, యం.వినోద్‌కుమార్, ఓబులేష్, యాదవ్ జేఏసి సంఘ నాయకులు రాజయ్య, ఉమామహేశ్వర రావు పాల్గొని సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త వంతెన నిర్మించండి

## వంతెన అవసరాన్ని అధికారులు, పాలకులు గుర్తించాలని కోరుతున్న పలు గ్రామాల ప్రజలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: షుమారు 45 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన అది. గత ఐదేళ్లుగా శిధిలావస్థకు చేరింది. రెండు ప్రక్కల ఉన్న రెయిలింగ్ పగిలిపోయాయి. కేవలం ఒక వాహనం వెళ్లే వీలుగా అప్పట్లో నిర్మించారు. ఇప్పుడు రద్దీ పెరిగింది. మరో వంతెన అవసరం ఏర్పడింది. చీమకుర్తి కె.వి.పాలెం మధ్య ఒంగోలు బ్రాంచ్ కెనాల్ (ఓ. బి. సీ) పై నిర్మించిన పాత వంతెన ఇది. గత ఐదేళ్లుగా వంతెనకు తూర్పుగా మరో వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఈ శిధిల వంతెనపై భారీ లారీలు, గ్రానైట్ ట్రాలీలు తిరుగుతున్నాయి. ఎప్పుడైనా వంతెన పడిపోతే, చీమకుర్తి నుండి దక్షిణం వైపు వాహనాలు పోవడానికి దారి మూసుకుపోతుంది. ఎన్ఎస్పి అధికారులు ఈ వంతెనను పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులతో కలిసి మరో క్రొత్త



వంతెన నిర్మిస్తే గాని వంతెన పై రాకపోకలు సజావుగా జరగవు. చీమకుర్తి నుండి కొండేపి, కామేపల్లి, కందుకూరు వెళ్లే రహదారి ఇది.. వంతెన అవసరాన్ని అధికారులు, పాలకులు గుర్తించాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో దాతల సహకారంతో అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు.ఆదివారం పెదకాకాని శంకర నేత్రాలయం , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచేందుకు దాతల సహకారం అభినందనీయమన్నారు.ఈ ప్రాంతంలో శంకర కంటి వైద్యశాల అందిస్తున్న సేవల ద్వారా అనేకమంది కంటి చూపు పొందారన్నారు.వైద్య శిబిరాన్ని ప్రారంభించి న ఆనందబాబు కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో



మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, తెనాలి మున్సిపల్ మాజీ చైర్మన్ పెండ్యాల వెంకట రావు, శంకర వైద్యశాల వైద్యులు,టిడిపి నాయకులు అమ్మిశెట్టి కిషోర్, కుచ్చళ్ళపాడు సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,దాది లక్ష్మణరావు,బండారు సూరిబాబు,కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గైనకాలజిస్ట్‌గా డాక్టర్ కుంభ నాగమణి



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి గైనకాలజిస్ట్ డాక్టర్‌గా కుంభ నాగమణి నియమించినట్లు ఉన్నతాధికారులు ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగమణి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొండేపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి రావడం జరిగిందన్నారు. ప్రతినిత్యం రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తానని ఆమె తెలిపారు. కొండేపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి వచ్చేందుకు కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామికి, ఉన్నత అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని మద్దులూరు రోడ్డులో గల కవనెంట్ చర్చి నందు ఆదివారంనాడు 30 మంది కళాశాల పాఠశాల విద్యార్థులకు కట్టవారిపాలెం గ్రామానికి చెందిన చింతల వెంకయ్య కుమారుడు చింతల వెంకట్ అఖిల్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొండేపి ఎస్ఐ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రులను కోల్పోయిన బీద విద్యార్థులకు సహాయండం చేయడం ఎంతో మంచిదనీ, దాత వెంకట అఖిల్‌కు అభినందనలు తెలియజేశారు. చర్చి పాస్టర్ అంగలకుర్తి బ్రహ్మయ్య, సంస్థ కార్యదర్శి వీరమోసు మస్తానరావు మాట్లాడుతూ మన ఊరి వికాసం సంస్థ తరపున రాజకీయాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మన ఊరి ఆరోగ్య వికాసం అధ్యక్షుడు కట్టా రవికుమార్, కార్యకర్తలు కె.లక్ష్మి నరసింహం, కె.రాము, అరికట్ల రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వరికూటి అశోక్‌బాబు



చావలి(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం చావలి గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు పిరాటి వెంకట సుబ్బారావు-విజయలక్ష్మి ల కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన వధూవరులైన పిరాటి వాలేష్-శిరీషలను ఆశీర్వదించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు.అశోక్ బాబు తో పాటు వేమూరు ఎంపిపి యల్లమాటి మోహన్,వైఎస్ఆర్‌సీపీ నాయకులు గాజుల బాను ప్రకాష్,గాజుల మోహన్,కూచిపూడి రవి విష్ణుమొలకల వెంకటేశ్వరరావు,విష్ణుమొ లకల రెడ్డియ్య,గోపాలం రాము, గాజుల వెంకట కృష్ణారావు, లంక శ్రీను,జల్లి జోషికాంత్,నమ్మెట విజయ భాస్కర్,దాసరి కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న టీడీపీ నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్: నారా చంద్రబాబు నాయుడు నుఅక్రమంగా అరెస్ట్ చేసిన పుడు ఆయనకు బెయిల్ వచ్చి ముఖ్య మంత్రి అవ్వాలని టిడిపి నాయకులు చిలుకూరి బాలాజీ టెంపుల్‌లో మొక్కు కున్నారు. అందులో భాగంగా మొక్కు తీర్చుకొని, చిలుకూరు బాలాజీ స్వామి కీటిడిపి నాయకులు నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి గుర్రం బాలకృష్ణ, తెలుగు యువత నాయకులు మారం శ్రీనివాసరెడ్డి, గంగినేని సుధాకర్, దాసరి వెంకటరత్నం, నిడమానూరి రవీంద్ర బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం క్రిస్టియన్ పేట పెదనందిపాడు ఆర్ఓబి కింద కేసాని రవీంద్ర (48) అద్దె ఇంట్లో నివాసం ఉంటూ ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటన చోటుచేసుకుంది. అదే ప్రాంతంలో సాయి శ్రీనివాస్ వైన్స్ లో క్యాషియర్ గా విధులు నిర్వహిస్తు జీవనం సాగిస్తున్న క్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించుకొని ఇంటికి వచ్చారని అనారోగ్యానికి కారణమైన మద్యాన్ని మానేయమని భార్య వేడుకుందని ఆదివారం ఉదయం భార్యను పుట్టింటికి పంపించి పిల్లల్ని ఆడుకోమని బయటికి పంపించి సీలింగ్ ఫ్యాన్ కు ఉరేసుకున్నాడు. పిల్లలు తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి తలుపులు వేసి ఉండటంతో బంధువులను పిలిచి తలుపులు తీపించేసరికి ఫ్యాన్ కి ఉరేసుకొని వేలాడుతున్న దృశ్యాన్ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే బాధితుడి భార్యకు చరవాణి ద్వారా సమాచారం అందించి బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు సమీప బంధువులు. అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై ఏరియా వైద్యశాల ఔట్ పోస్ట్ సిబ్బంది రవీంద్ర భార్య వద్ద ఫిర్యాదు లిఖితపూర్వకంగా స్వీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పట్టణ సీఐ కె రాంబాబు.

## ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: 'ఐ వై ఎస్' నేతృత్వంలో ప్రతిరోజూ శారీరశ్రమ చేయడం ద్వారా వ్యాధులు దూరం అవుతాయని, దీన్ని ప్రజలు పాటించాలని గుంటూరు కాటూరి మెడికల్ కళాశాల సాధారణ వైద్యనిపుణులు డాక్టర్ బ్రయిన్ అన్నారు. స్థానిక ముస్లిం షాదీఖానా వద్ద ఐవైఎస్ ఇండియన్ యూత్ సొసైటీ నేతృత్వంలో ఉచితమెగా వైద్య, రక్తదాన శిబిరం జరిగింది. సంస్థ ప్రతినిధి షేక్ ఖాసింవలి, మస్తాన్ రబ్బాని, ఆదిత్య గోగినేని, రవితేజ, శివదుర్గాప్రశాంత్ నేతృత్వంవహించారు. గుంటూరు కాటూరి మెడికల్ కళాశాలకు చెందిన సాధారణ వైద్యనిపుణులు వెంకటతేజ, ఆర్థో వైద్యులు డాక్టర్ అమీర్, ఆప్తమాలజీ డాక్టర్ మాధురి, నరములు/గుండె వైద్యనిపుణులు డాక్టర్ మేరీ పాల్గొన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంట ల వరకు అద్దంకి పట్టణంతో పాటు సమీప గ్రామాల నుంచి 350 మంది రోగులు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. 10 మం ది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రయిన్ మాట్లాడుతూ రోగుల వద్దకే వైద్యులు అనే ఉద్దేశ్యం తో గ్రామీణ ప్రాంతంలో వైద్యసేవలు అందిస్తున్నా మన్నా రు. అధికంగా మధుమేహం,హైపర్‌టెన్షన్, మోకాళ్ల నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య అధికంగా నమోదైందన్నారు. నిరంతరం శారీరక శ్రమ ఉండి, పౌష్టికాహారం తీసుకున్నపుడు వ్యాధులు దూరంగా ఉంటాయని వెల్లడించారు. రోగులకు మందులు ఉచితం గా అందించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సిల్వర్‌జూబ్లీ వేడుకలు


సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని సూదనగుంట కోటయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 వార్షిక సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో వారు ఒకరినొకరు ఈ ఆత్మీయ సమ్మేళన వేడుకలులలో కలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలకు దేశ, విదేశాల నుంచి పాత మిత్రులంతా తరలి వచ్చారు. ఇన్నేళ్లపాటు కలుసుకొని వారైతే ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులు పీవీ నరసింహారెడ్డి, పీవీ ప్రసాద్ రావు, టి.వెంకటేశ్వర్ రెడ్డి, జి.ఓబుల్ రెడ్డి, చావా నాగేశ్వరరావు, సిహెచ్ కొండయ్య, యు.పోలయ్య, బి.భాస్కర్ రావులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు



అందరూ కలిసి ఒకరినొకరు ఆప్యాయత పలకరించుకుని ఆలింగం చేసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అందరూ కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు చదువు కున్న పాఠశాలకు, చేయూత ఇవ్వాలని ఈ మేరకు నిర్ణయించుకున్నారు. అమెరికా, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు, విజయవాడ, సూళ్లూరుపేట తదితర కేంద్రాల నుండి పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళన వేడుకలకు తరలి వచ్చారు.

# మత్స్యకార సమస్యలు పరిష్కరిస్తాం: మెరైన్ ఎస్ఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: 20వ రాష్ట్ర సర్వసభ్య సమావేశలు ముగింపు సమావేశం కాపు కళ్యాణ మండ పంలో ఆదివారము మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్య ంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్ఎస్ఎస్ ప్రాంత సంఘ మానవీయ రవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ భాగంగా సాగరంలోని జలాలు కలుషితం కాకుం డా మత్స్యకార సమాజంతో పాటు, ఎన్జీవోలను కలుపుకొని ఒక స్టడీ గ్రూపును ఏర్పాటు చేసుకొని వాటిపై నివారణ చర్యలపై అధ్యయనం చేయాలని సూచించారు. మరో అతిథి సూర్యలంక మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడు తూ తీర ప్రాంతాలలో 12 నాటికల్ మైళ్ల లోపు జరిగే ఎటువంటి సమస్యనైనా మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మేము వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. మత్స్యకారులకు సముద్రంలో ఏదైనా సమస్య ఎదురైనప్పుడు మా యొక్క



టోల్ ఫ్రీ నెంబర్1093కు ఫోన్ చేయాలని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాననీయ మురళి ధరమ్ జీ, రాష్ట్ర అధ్యక్షులు ఉమ్మడి మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరి మళ్ళ వాసు, రాష్ట్ర సెక్రటరీ సన్నపు తిరుపతిరావు, గౌరవాధ్యక్షులు మైలా శ్రీనివాస్, అర్జున కుమార్, సీమ జాగరణ మంచు దక్షిణ రాష్ట్రాల సమ్యోజకులు కొలం గారి పోలయ్య, కోర్ కమిటీ సభ్యులు, స్టేట్ కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి సహాయ నిధి( సీఎంఆర్ఎఫ్)నుండి అమృతలూరు మండలం పాంచాలవరం గ్రామానికి చెందిన కొమరాబత్తిని ప్రమీల రాణి అనారో గ్యంతో బాధపడుతు న్నారు.సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్ వో సి)చికిత్స కోసం బిల్ ను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూపంలో రూ. 2,14,934 లు మంజూ రు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎల్ వో సి రూపంలో మాజీ మంత్రి, వేమూరు నియోజక వర్గ శాసనస భ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం అందించారు.

## శుభకార్యాల్లో గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పలు శుభ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సోదరులు దామచర్ల శ్రీమన్నారాయణ కుమారుడు ఆంజనేయ అఖిలేష్ నూతన వస్త్ర బహుకరణ వేడుకకు హాజరై చిరంజీవిని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు కడి యాల లలిత్ సాగర్ దంపతులు ఆశీర్వ దించారు. చిలకలూరిపేటలో గొట్టిపాటి వంశీ కుమార్తెల నూతన వస్త్ర బహుక రణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ను డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ దంపతులు ఆశీర్వదించారు.

## గుండెపోటుతో జన సైనికుడి మృతి



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బత్తులవారిపా లెంకు చెందిన జనసైనికుడు బత్తుల శివశంకర్(35) శనివారం గుండెపోటుతో కన్నుమూశాడు. భవానీ సెంటర్ నుండి దర్శి రహదారిలో సోడా బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం గుండెపోటు రావటంతో బండి వద్దనే ముందుకు పడిపోయాడు. ఆసుపత్రికి తరలించే లోపు కన్నుమూసినట్లు స్నేహితులు తెలిపారు. యువకుడి తల్లిదండ్రులు కృష్ణారావు నాగేంద్రమ్మ పచ్చాకు కూలీ పనుల నిమిత్తం వలసవెళ్లారు. ఆదివారం ఉదయం వారు ఇంటి వద్దకు వచ్చిన తరువాత జనసేన నేత గోరంట్ల సాయి ఆధ్వర్యంలో జనసైనికుల నుంచి సేకరించిన విరాళాలు రూ.50 వేలను మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. మృతునికి భార్య, కుమారుడు (6) ఉన్నారు.



## వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు,మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పిటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో బాపట్ల జిల్లా చింతపల్లిపాడు గ్రామ వాస్తవ్యులు గోరంట్ల నిహిర పుట్టినరోజు సందర్భంగా తండ్రి గోరంట్ల ప్రవీణ్ కుమార్, తల్లి మాధురి, తాతయ్య గోరంట్ల సాంబశివరావు, నానమ్మ రాజ్యలక్ష్మి, కుటుంబ సభ్యులు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## 12న హనీఫ్‌షా ఖాద్రి ఉరుసు మహోత్సవం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో వెలిసిన శ్రీ హజరత్ సయ్యద్ హనీఫ్‌షా ఖాద్రి అవులియా బాబా ఉరుసు మహోత్సవం ఈ నెల 11వ తేదీన ప్రారంభం కానుందని దర్గా పీఠాధిపతి సయ్యద్ తాజ్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీన గుసూల్ ముబారక్ కార్యక్రమంతో మహోత్సవ ప్రారంభమవుతుందని, 12వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు జెండా ఉత్సవం, గందోత్సవం, సాయంత్రం అన్నదాన కార్యక్రమం ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 13వ తేదీ గురువారం సాయంత్రం 6గంటలకు దీపారాధనతో ఉరుసు మహోత్సవం ముగుస్తుందని వివరించారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు హల్చల్ జహీర్ కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన షటిల్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో క్రీడలను ఆడుతూ అందరికీ స్ఫూర్తిగా నిలవాలి అన్నారు. అనంతరం జరిగిన పోటీల్లో జనసేన పార్టీ నాయకులు హల్చల్ జహీర్ ప్రథమ బహుమతిగా పదివేల రూపాయలను ఆయన చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణయ్యకు మాదాసి ఘన నివాళి



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని మూగ చింతల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు బచ్చల కోటు తండ్రి కీ.శే.బచ్చల క్రిష్ణయ్య ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, పి.డి.సి.సి. బ్యాంకు మాజీ ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య క్రిష్ణయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిట్టపాలెం వైకాపా నాయకులు, ఉపసర్పంచ్ మండవ మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధి పనులపై దేవాదాయ అధికారుల సమీక్ష



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు దేవాదాయశాఖ అధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి దేవాదాయశాఖ డి.ఇ.ఇ సిహెచ్ శ్రీనివాస్ పరిశీలించారు.ఆదివారం దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలుచేసిన అనంతరం ఇంజనీరింగ్ అధికారి దేవస్థానం మాహాప్రాకారం నిర్మాణం, కోవిలంపాడు జాతీయ రహదారి నుండి దేవస్థానం వరకు వచ్చు రహదారి నందు నిర్మించనున్న ముఖద్వార నిర్మాణం, అన్నదాన భవనం, దాతల సహకారంతో నిర్మించనున్న రేకుల షెడ్లు, భక్తులకు అవసరమగు మరుగుదొడ్ల వసతులు, తదితర అభివృద్ధి పనుల గురించి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణలను అడిగి తెలుసుకుని అభివృద్ధి పనులకు ప్రణాళికలు, వ్యయ అంచనా, కొలతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా త్వరలో అభివృద్ధి పనుల నిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇంజనీర్ శ్రీనివాస్, ఇఓ నరసింహబాబు, ధర్మకర్త చినఆది నారాయణ, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## ఉచిత మెగా శిబిరంలో ఎయిమ్స్ వైద్యుల సేవలు



పొదిలి, మేజర్‌న్యూస్: మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత మెగా శిబిరంలో ఎయిమ్స్ వైద్యులు సేవలందించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ వి నీరజ, డాక్టర్ బి రామలింగేశ్వరరావు, డాక్టర్ బి.వి.రమణారెడ్డి, డాక్టర్ పి విజయేంద్ర ,డాక్టర్ పి బ్రహ్మ రెడ్డిల వైద్య బృందం వివిధ రకాల వైద్య సేవలు అందించారు .ఈ శిబిరంలో 190 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని మానవత సేవా సంస్థ డైరెక్టర్ కాటూరి వెంకటనారాయణ బాబు,శ్రావణి వెంకటేశ్వర్లు మరియు అధ్యక్షులు సామంతపుడి నాగేశ్వరరావు లు ప్రారంభించారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు ఒంగోలుకు చెందిన రాజన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బీరం రాజమోహన్ రెడ్డి అన్నదాన సౌకర్యం కల్పించారు. అనంతరం వైద్య సేవలు అందించిన వైద్యులను మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణ టెక్నో స్కూల్లో వైభవంగా అబాకస్ బ్రెయిన్ బ్యాకిల్






ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతపేటలో ఉన్న నారాయణ టెక్నో స్కూల్ నందు జిల్లా స్థాయి అబాకస్ బ్రెయిన్ బ్యాకిల్ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎజియం పెద్దిరెడ్డి, సిపి వేదవతి, మన్నం శ్రీనివాసులు, విజయలక్ష్మి, కోఆర్డినేటర్ మోహినీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసంతి, నిరూప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో అంకెల గారడీలను తలపిస్తూ విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించేలా విద్యలో గణితాన్ని కొత్త పుంతలు తొక్కడానికి ఉపయోగపడే గణిత క్రీడా నైపుణ్యమే ఈ అబాకస్ అని అన్నారు. అలుపెరుగని గడియారంలో అహర్నిశలు విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడమే నారాయణ విద్యాసంస్థల ముఖ్య ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ 2వ మహాసభలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ 2వ మహాసభలు నగరంలోని సిపిఐ ఆఫీస్‌లో జరిగాయి. ఈ సమావేశంలో జిల్లాలో ఉన్న బ్యాంకు రిటైరీస్, ఫ్యామిలీ పెన్షనర్స్ అందరూ పాల్గొన్నారు. 200 మందికి పైగా పాల్గొన్న ఈ మహాసభలలో జిల్లాలో ఉన్న అన్ని బ్యాంకుల రిటైరీస్, ఫ్యామిలీ పెన్షనర్స్ పాల్గొన్నారు. ఈ మహాసభలలో ఎపిబిఆర్ఎఫ్, ఎఐబిఆర్ఎఫ్ నాయకులు అందరూ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్లారావు, అధ్యక్షులు బివివి కొండలరావు ల్లాంటి అగ్రనేతలు పాల్గొని బ్యాంకు రిటైరీస్ ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాల గురించి వివరించారు. అనేక మంది బ్యాంకు రిటైరీస్ తమ సమస్యల గురించి వివరించారు. ఆ తర్వాత నూతన కమిటీ ఎన్నికలు జరిగినవి. పికె రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా, పి.పుష్పరాజు అధ్యక్షులుగా, యువి రత్నం, సిబి రావు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా, 50 మందితో నూతన కమిటీ ఏర్పాటుచేశారు.



## బూచేపల్లిని కలసిన ముత్యాల నారాయణరెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా వైసిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలను మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం దర్శి పట్టణంలోని బూచేపల్లి నివాసగృహంలో వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలను కలిసి వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమించినదుకు కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ అభివృద్ధికి నిరంతరం పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషిచేస్తానని తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలువుతున్నట్లు ముత్యాలనారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి (వైస్ ఎంపిపి), యం.తిరుమల రెడ్డి, ముత్యాల రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## చిన్నమ్మాయికి ఎమ్మెల్యే బిఎన్ ఘన నివాళి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక అంబేద్కర్ నగర్‌లో మృతి చెందిన టిడిపి నేత మార్పుడి అంజయ్య సతీమణి చిన్నమ్మాయికు ఆదివారం ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ ఘన నివాళులర్పించారు. చిన్నమ్మాయి మృతదేహాన్ని ఎమ్మెల్యే విజయ్ కుమార్ సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, సంతనూతలపాడు టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్ బాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, టిడిపి నాయకులు ఎస్.కొండలరావు చిన్నమ్మాయికి నివాళులర్పించారు.

## పాఠశాలకు వెళ్ళేందుకు బస్సు సౌకర్యం కల్పించాలి



కంభం, మేజర్‌న్యూస్: మండలంలోని సూరేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రతి రోజు 12 కిలోమీటర్లు రూ.60లు చెల్లించి కంభంలోని తమ పాఠశాలకు వెళ్ళవలసి వస్తుందని విద్యార్థులు వెల్లడించారు. డబ్బులు లేని సమయంలో ప్రతిరోజు 12 కిలోమీటర్లు నడవవలసి వస్తుందని గతంలో ఉన్న ఆర్టీసీ బస్సును తొలగించడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు అన్నారు. అధికారుల స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# ఘనంగా ముగిసిన క్విస్ ఫెస్ట్-2025

## దేశ నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు - అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

## వికసిత భారత్‌ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం: అధినేత కళ్యాణ్‌చక్రవర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ కళాశాలలో క్విస్ ఫెస్ట్ 2025 మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగింది. ఫిబ్రవరి 7,8,9 తారీఖుల్లో జరిగిన ఈ ఫెస్ట్ 7వ తారీఖు ప్రారంభం కాగా ఆదివారం ముగిసింది. సస్టైనబులిటీ కాన్సెప్ట్‌తో రివైవ్, రీ యూజ్, రీ సైకిల్ థీమ్‌తో ఈ ఏడాది క్విస్ ఫెస్ట్ నిర్వహించారు. దాంట్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలకు దేశ నలుమూలల నుంచి విద్యార్థులు హాజరైనట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి గారు మీడియాకి తెలియజేశారు. వివిధ కాలేజిల నుంచి దాదాపు మూడు వేలమందికి పైగా విద్యార్థులు సాంకేతిక ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్పోర్ట్స్‌లో పాల్గొనినట్లు చెప్పారు. ఇక మూడో రోజు ఆదివారం క్విస్ ఫౌండర్స్ డే, ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఐటీ రాయ్ పూర్ డైరెక్టర్ ఎన్వీ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్విస్ బెస్ట్ కళాశాల అని కొనియాడారు. ఇక్కడ జరుగుతున్న ప్రాజెక్ట్ లు, ఇక్కడి టీచింగ్ విధానం అద్భుతంగా ఉందని కొనియాడారు.






### వికసిత భారత్‌ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం: విద్యాసంస్థల అధినేత కల్యాణ్ చక్రవర్తి

ముగింపు కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడారు. భారత్ మాతాకి జై, ఆంధ్ర మాతాకి జై అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత భారతాన్ని నిర్మించాలనే మన ప్రధాని లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తూ ఈ థీమ్స్ తీసుకొచ్చినట్లు తెలిపారు. దాంట్లో భాగంగానే పోయిన ఏడాది సోషియో ఎకానమి ఎక్స్ పో నిర్వహించామని, ఈ ఏడాది సస్టైనబులిటీలో భాగంగా రివైవ్, రీ యూజ్, రీ సైకిల్ థీమ్ తో ఫెస్ట్ నిర్వహించినట్లు చెప్పుకొచ్చారు. వికసిత భారతం దిశగా, మేక్ ఇన్ ఇండియా అనే నినాదంతో విద్యార్థులు ఆలోచించాలని, క్విస్ కళాశాలలో చేస్తున్న ప్రాజెక్టులను అందరూ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటికి క్విస్ కళాశాలలో 700 ప్రాజెక్టులు ఉన్నాయని అన్నారు. క్విస్ ఫెస్ట్‌ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రిని, ప్రిన్సిపల్ డాక్టర్ వైవి. హనుమంతరావుని, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబుని, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావుని, కన్వీనర్ సమీర్‌ని అభినందించారు. అనంతరం మాట్లాడిన క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ గాయత్రి, ఫెస్ట్‌ని సక్సెస్ చేసినందుకు ప్రతి ఒక్కరిని అభినందించారు. దేశ నలుమూలల నుంచి విద్యార్థులు పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఇక ఫెస్ట్ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతి కార్యక్రమాలు అందిరనీ అలరించాయి. వివిధ కాలేజీలకు చెందిన దాదాపు 173 మంది సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొనినట్లు తెలియజేశారు. ఫెస్ట్ ఏర్పాటు చేసిన యాజమాన్యానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు తామంతా సంతోషంగా ఉన్నామని, చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ప్రోత్సహిస్తున్న యాజమాన్యానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.



# జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు రాబట్టాలి

## - మంత్రులు, ఎమ్మెల్యేలకు సిపిఎం వినతి -

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి, పెండింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు నిధులు రాబట్టాలని జిల్లాకు చెందిన మంత్రులు, జిల్లా పరిషత్ చైర్మన్, అధికార, ప్రతిపక్ష శాసన సభ్యులను సిపిఎం కోరింది. ఆదివారం ఆ పార్టీ బృందం జిల్లా పరిషత్ సమావేశం మందిరం వద్ద జిల్లాకు చెందిన మంత్రులు డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో పాటు అధికార, ప్రతిపక్ష శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బిఎన్ విజయ కుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌లకు వినతి పత్రాలు అందించారు. ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించినప్పటికిని కేంద్రం ప్రకటించిన బడ్జెట్లో జిల్లా గురించి ప్రస్తావన లేనందున జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు నిధులు రాబట్టేందుకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లాలోని కొంత భాగాన్ని, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని కొంత భాగాలను కలిపి 1970లో ప్రకాశం జిల్లా ఏర్పడిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇటీవల పునర్విభజనతో 38 మండలాలతో ప్రకాశం జిల్లాగా ఏర్పడిన జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆశించినా అమలు కాలేదన్నారు. జిల్లా ఏర్పడి 54 ఏండ్లు గడిచినా కరువు కాటకాలతో వెనుకబడివుందని, ఫ్లోరిన్ నీటితో గొంతు తడుపుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజాప్రతినిధులను కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, కార్యదర్శివర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బి. రఘురాం, జిల్లా నాయకులు తోట తిరుపతి రావు, ఎస్. స్వామి రెడ్డి తదితరులు ఉన్నారు.





# బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**మొదటి పేజీ తరువాయి** క్షణకాల సంతోషం కోసం డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు బానిసలై నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకోవద్దన్నారు. ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ప్రాణాలకు రక్షణ కవచం లాంటిదని, ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని ఎస్పీ చెప్పారు. ఈ రన్‌లో పాల్గొన్న యువతి, యువకులు ప్రజలకు క్యాన్సర్, మత్తు పదార్థాల నియంత్రణ, హెల్మెట్‌పై అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఒంగోలు శాసనసభ్యులు మాట్లాడుతూ సరైన ఆహారపు



అలవాట్ల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ భవిష్యత్తుపై యువత దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ మాట్లాడుతూ నేటి యువత ఎక్కువగా ఒత్తిడికి లోనవుతోందని, దీన్ని అధిగమించేందుకు సరైన జీవనశైలిని అలవర్చుకోవాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.










# మానవత్వం చాటుకున్న ఎస్పీ

## నాయుడుపాలెం ప్రమాదంలో క్షతగాత్రులకు సహాయం

## అందించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ మానవత్వం చాటుకున్నారు. టంగుటూరు మండలం నాయుడుపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు వ్యక్తులకు తక్షణ సహాయం అందించారు. ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై టంగుటూరు వైపు ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు, అదే దిశగా వస్తున్న కారు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. అదే మార్గంలో ప్రయాణిస్తూన్న జిల్లా ఎస్పీ సంఘటనా స్థలాన్ని గమనించి, వెంటనే తమ వాహనాన్ని ఆపి గాయపడిన వారికి సహాయం అందించారు. ఆ సమయంలో తాలూకా హైవే మొబైల్ ఉంది. అంబులెన్స్ (1033)కు కాల్ చేసి ప్రథమ చికిత్స చేయించడంతో పాటు, బాధితులను సమీప ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రమాదానికి కారణమైన కారును నడిపిన వ్యక్తిని తనిఖీ చేయించి, అతడు మద్యం సేవించి వాహనం నడిపినట్లు నిర్ధారణ కావడంతో సంబంధిత అధికారులకు అతనిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గాయపడిన వ్యక్తులను వెంటనే అంబులెన్స్‌లో పంపించి, తన మానవత్వాన్ని చాటుకున్న ఎస్పీ దామోదర్‌పై ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## జిసిజిటిఏ నూతన కార్యవర్గం ఎన్నిక




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని దామచర్ల సక్కుబాయ్యమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర స్థాయి ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం సాధారణ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 200 మందికి పైగా జిసిజిటిఏ లెక్చరర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిసిజిటిఏ నూతన అధ్యక్షుడిగా డా.పి.గోపాల నాయుడు, ప్రధాన కార్యదర్శిగా డా.ఎం.శ్రీనివాస రెడ్డి, ఒంగోలు సహాయ అధ్యక్షుడిగా డా.ఎం.యు.శేషయ్య, ఆర్థిక కార్యదర్శి డా.కె.నవీన, సంయుక్త కార్యదర్శిగా డా.కె.శ్రీనివాస్, మహిళా కార్యదర్శిగా డా.పి.సుజాతలను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సమస్యలపై చర్చించడంతో పాటు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై కూడా ప్రణాళిక రూపొందించారు.

## జిల్లా గ్రంధాలయంలో 'చదవడం మాకిష్టం'



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలు నందు చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి పిల్లలతో పుస్తక పఠనం చేయించడం జరిగింది. తదుపరి పిల్లలతో నీతి కథలు, పంచతంత్ర కథలు, దేశ నాయకుల చరిత్రలకు సంబంధించిన కథలు చదివించటం మరియు పిల్లలతో సొంతంగా కథలు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప గ్రంథపాలకురాలు మాట్లాడుతూ పుస్తకాలు కొనలేని వారు లైబ్రరీ సభ్యత్వం ద్వారా పుస్తకాలు అరువుగా తీసుకోవచ్చు.గ్రంథాలయాలు జ్ఞానాన్ని పొందడానికి గొప్ప ప్రదేశం. పుస్తక పఠనం వలన జ్ఞాన పురోగతిని ప్రోత్సహించడానికి గొప్ప మూలం అవుతుంది. తమ ఖాళీ సమయంలో గ్రంథాలయంకి వచ్చి పుస్తకాలు చదవటం వలన జ్ఞానాన్ని పెంచుకోవచ్చు. అలాగే ఇతరత్రా పుస్తకాల్ని చదవడం వలన అభిరుచుల్ని పెంచుకోవచ్చు. తద్వారా జీవితాన్ని తీర్చిదిద్దుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది యస్. అనిల్ బాబు, పి.ఇమ్మానుయేలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్యాలకు గ్రామస్తులు అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి చెందిన ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్) ప్రకాశం జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఆదివారం గ్రామస్థులు అభిమానులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు అభిమానులు ఆత్మీయులు కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అయ్యలూరివారిపల్లె పంచాయతీ సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికై సమాజ సేవలు ప్రజాసేవ లక్ష్యంగా మండలంలో పలు కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొందిన ముత్యాలనారాయణరెడ్డి వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శిగా నియామకం అభినందనీయమని మరింత ఉన్నత పదవులు పొందాలని ముత్యాల నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# తాడేపల్లిలో జరుగే ధర్నా జయప్రదం చేయండి: జెబి శ్రీధర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్ ఫీడర్ రోడ్డులోని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖా కమిషనర్ ఆఫీసు ముందు ఈనెల 24 న జరగనున్న ధర్నాకు జిల్లా వ్యాప్తంగా కూలీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె బి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ ఉపాధి హామీలో 200 రోజులు పనిదినాలు కల్పించి, రోజు వేతనం రు.700 ఇవ్వాలి. మెటీరియల్ కాంపోనెంటు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. వలసలు ఆపాలని, ఉన్న గ్రామాల్లోనే పనులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడి ఉపాధి హామీ చట్టం సాధించి కూలీలకు అందుబాటులోకి వచ్చేలా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ సంఘం ఉద్యమిస్తోందన్నారు. సరియైన ఉపాధి లేక వ్యవసాయ కూలీలు వలస బాట పట్టారన్నారు. ఉపాధి కూలీల చేత చేయించాల్సిన పనులను కాంట్రాక్టర్లతో,యంత్రాలతో చేయిస్తూ, పేదల కడుపులు కొడుతున్నారు. ఉపాధి హామీ పనులకోసం అధికారులు చుట్టూ తిరిగినా పనులు కల్పించడం లేదన్నారు. చేసిన పనికి నెలలు తరబడి బిల్లులు చెల్లించడం లేదన్నారు.




ఉపాధి కూలీలకు పనులుకల్పించకపోతే ఉపాధి భృతి గా సంవత్సరంలో ప్రతి కూలీకి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. పని ప్రదేశాలలో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని, మజ్జిగ ప్యాకెట్లు తప్పనిసరిగా అందజేయాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాల్లో మరణిస్తే 10 లక్షలు ఎక్రేషియా ఇవ్వాలన్నారు. మండల స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మామిడి బత్తుల వెంకటేశ్వరరావు, ఖమ్మంపాటి ఎలమంద, బాపట్ల సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 19 ఏళ్ల లోపు పిల్లలు నులిపురుగుల మాత్రలు వేసుకోవాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో 19 ఏళ్ల వయసు లోపు ఉన్న ప్రతి ఒక్కరూ నులి పురుగుల నివారణ మాత్రలు ఆల్బెండజోల్ తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. బాపట్ల పట్టణం ఏరియా వైద్యశాల ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు ఆదివారం పత్రిక సమావేశం నిర్వహించారు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు ,అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని నులిపురుగులు వలన శరీరంలో రక్తహీనత, ఆకలి లేకపోవ డం, కడుపు నొప్పి, వికారము లాంటి ఇబ్బందులు తలెత్తుతా యని కాబట్టి దీని నివారణ చర్య లో భాగంగా ప్రతి బిడ్డకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని కోరారు. ఎవరైతే పదో తేదీన స్కూలుకి హాజరు కాని విద్యార్థినీ విద్యార్థులకు 17వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలియజేశారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి సహకరించి నేడు జరుగు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# 16న దళిత హక్కుల పోరాట సమితి సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 16వ తేదీ బాపట్ల జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జనరల్ బాడీ సమావేశం ఉదయం 11 గంటలకు శృంగార పురం బాపట్ల సిపిఐ జిల్లా కార్యాలయం లో జరుగుతుంది. రాష్ట్రంలో డిహెచ్పిఎస్ దళితుల పక్షాన నిబద్ధతతో అన్ని జిల్లాల్లో సమితులు ఏర్పాటు చేసుకొని పనిచేస్తుంది. అర్హుడైన ప్రతి దళితుడికి రెండు ఎకరాలు భూమి, ఇంటి స్థలం, ఉపాధి కల్పించాలని నిరంతరం పోరాటం చేస్తుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం నిర్వీర్యం కాకుండా, హైకోర్టులో, సుప్రీంకోర్టులో జడ్జిల నియామకాలు జరిగే సందర్భంలో రిజర్వేషన్లు పాటించాలని కోరుతుంది. ప్రతి దళితుడికి రక్షణ చట్టాలను కచ్చితంగా ప్రభుత్వం అమలు చేసే విధంగా డిమాండ్ చేస్తుంది. ఎప్పటికప్పుడు దళితులను చైతన్య పరుస్తూ, ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతుంది. కావున డిహెచ్పిఎస్ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి దళిత యువతి ,యువకులు, దళిత ప్రజలు హాజరుకావాలని,ఈ సమావేశం చాలా ప్రాధాన్యత తో జరుగుతున్నదని మన అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు చేపట్టటానికి ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. దయచేసి అందరూ సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ పాప జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ.

# కమిషనర్ చొరవతో వివేకానందకాలనీ పార్కు ఆధునీకరణ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 23 వ వార్డు వివేకానంద కాలనీ మునిసిపల్ పార్క్ ను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాలతో, మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి నిరంతర పర్యవేక్షణ ఫలితంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులు నిరంతరం శ్రమించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చిన్నపిల్లల ఆట పరికరాలను అమర్చి ఆధునికరించారు. ఒకప్పుడు అపరిశుభ్రంగా ఉన్న ఈ పార్క్ ఇంత చక్కగా రూపు దిద్దుకుంటుందని అనుకోలేదని అక్కడికి వచ్చిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వివేకానంద కాలనీ సొసైటీ సభ్యులు కమిషనర్ చొరవకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## తహశీల్దార్ హెచ్చరికలు



కొల్లూరు, మేజర్ న్యూస్: కృష్ణాన దిలో ఇసుక అక్ర మ తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని కొల్లూ రు తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు హెచ్చరిం చారు. మండల పరిధిలోని పెసర్లంక అరవింద వారిధి, చిలుమూరు వద్ద కృష్ణా నదిలో ట్రాక్టర్ల ద్వారా జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను తహశీల్దార్ పరిశీలించి అరవింద వారధి వద్ద నదిలోకి ట్రాక్టర్లు వెళ్లే మార్గానికి గండి.

## ప్రతి ఆదివారం అంబేద్కర్‌కు ప్రత్యేక నివాళులు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: అంబేద్కర్ యువ కెరటాలు ఎడ్యుకేషన్ , వెల్ఫేర్ సొసైటీ మంతెనవారిపాలెం వారి స్ఫూర్తితో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి పిట్టలవానిపాలెం కూడలిలో భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ ప్రతిమకు ప్రతి ఆదివారం పూలమాలాతో నివాళులర్పించడం జరిగుతుంది. అందులో భాగంగా 09/02/2025 (27) వ ఆదివారం నివాళులు అర్పించారు. (ఖాజీపాలెం మండే వారి పాలెం ) జంగం నాగేశ్వరరావు కుమారుడు జంగం శేఖర్ బాబు ఆధ్వర్యంలో జంగం రవి కుమార్, నత్తల రవి కిషోర్, దండమూడి బుజ్జి బాబు, బడుగు ఆమెన్ రాజ్, బడుగు ధన రాజ్, మల్లెల మురళి, కొమర బత్తిన భూషణం.

## పట్టభద్రుల ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్

బాపట్ల మేజర్‌న్యూస్: ఈనెల 27 న జరగనున్న పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ నేడు మధ్యాహ్నం మూడు గంటలకు ముగియనున్నది కావున గుంటూరు జిల్లా పరిధిలో ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది అని తెలియజేశారు కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం జిల్లా రెవెన్యూ అధికారి గుంటూరు సహాయ రిటర్నింగ్ అధికారి. కంట్రోల్ రూమ్ నెం.08643 2241029

# మిత్ర బృందానికి చిరు సత్కారం



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలో ని జాండ్రపేట బివి అండ్ బిఎన్ గవర్నమెంట్ హైస్కూల్లో 1979-80లో పదో తరగతి చదివి వివిధ రంగాల్లో పని చేసి పదవీ విరమణ చేసిన వారికి ఆదివారం సత్కారం జరిగింది. మండలంలోని జాండ్రపేట శివాలయంలో జరిగిన కార్యక్రమానికి సాహితీ వేత్త బట్ట మోహన్ రావుఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ చేసిన తర్వాత శేష జీవితాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జి.యజ్ఞ నాగేంద్ర ప్రసాద్, ఎస్.గంగాధర్, టి.వాసుదేవ్ సింగ్, ఎస్.శ్రీలక్ష్మి, ఎల్.వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సన్మానించారు. సంఘ నాయకులు పింజల శ్రీనివాసరావు, బట్ట శివప్రసాద్, కూర్మా రాహుల్, బి.సుబ్రహ్మణ్యం, వనజలత, అయినా నాగేశ్వరరావు, త్రిపురాంతకం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి నాయకులు చక్రవర్తికి జ్ఞాపిక బహుకరణ



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ శ్రీ స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీనియర్ బీజేపీ రాష్ట్ర నాయకులు క్విస్ విద్య సంస్థలు అధినేత చైర్మన్ డాక్టర్ నిడమానూరు సూర్య కళ్యాణ్ చక్రవర్తి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సంస్థ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఓబీసీ మాజీ సభ్యులు నాసిక శివాజీ, మేఘన, పినుప హరిబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఓట్లు వేసిన మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత పెంచాలి: కొమ్ము సుజన్ మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడిపి జనసేన బిజెపి కూటమి విజయానికి ఓట్లు వేసి రాష్ట్రంలో అధికారం రావడానికి విశేషంగా కృషిచేసిన మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో మొండి చేయి చూపిస్తున్నారని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలులోని స్థానిక ఎంఎస్‌పిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటుతున్నప్పటికీ ప్రకాశం జిల్లాలో మాదిగలకు మాత్రం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కూటమీ ప్రభుత్వం విఫలమవుతుందని సుజన్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. జీ.ఓ.ఎంఎస్ 25 కింద 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రకాశం జిల్లాలోనే ఎస్సీ జనాభాలలో మాలల కంటే మాదిగలు (1,70,000)లక్షా డెబ్బై వేల మంది ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని కానీ రాజకీయంగా మాత్రం మాల సామాజిక వర్గాలకు చెందిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దీనికి నిదర్శనమే జిల్లాలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, ఒంగోలు నగర మేయర్, జిల్లాలో ఉన్న ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో ఉన్న ఎమ్మెల్యేలు కూడా మాల సామాజిక వర్గానికి చెందిన వారే నన్నారు. ఓట్లు వేసే దగ్గర మాదిగలు ఉంటున్నారని రాజ్యాధికారం, నాయకత్వం, ప్రాతినిధ్యం వహించే దగ్గర మాలలు సింహభాగం అనుభవిస్తున్నారన్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు ఎ ఎం సి ఛైర్మన్ ఎస్సీ రిజర్వుడు కు కేటాయించడం జరిగిందని ఆ చైర్మన్ పదవి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వానికి ఓట్లేసి అండదండలుగా ఉంటున్న మాదిగ సామాజిక వర్గానికి రాబోయే నామినేటెడ్ పదవుల్లో సింహభాగం కేటాయించాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీఎస్ నాయకులు త్యాగరాజు, బాలాజీ, జయరాజు, రాజేష్, ఏసోబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యానాదయ్య ఉన్నత పాఠశాల వజ్రోత్సవ, జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ, ప్రభుత్వం జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం అద్భుతంగా సాగాయి. కళాశాల, పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆపాత మధురాలను నెమరు వేసుకుంటూ చిన్నపిల్లలు అయిపోయారు. వారి విద్యార్థి దశలో విద్యార్థులు విద్య నేర్చుకునే క్రమంలో వారు చేసిన చిలిపి పనులను, వారు గడిపిన తీరును గుర్తు చేసుకుంటూ పులకరించారు. ఈ మట్టిలో ఏ అదృష్టం ఉందో, మేము ఇక్కడ చదివి ఉన్నత స్థానాలకు చేర్చిందని సభలో కొనియాడారు. గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాస్ మాట్లా డుతూ తాను తాళ్లూరు మండలం రాజానగరం నుండి వచ్చి మద్దిపాడు హాస్టల్లో చేరి ఈ కళాశాలలో చదివి ఉన్నత స్థానాలకు ఎదిగానని అన్నారు. అటువంటి పాఠశాలకు వజ్రోత్సవ వేడుకలు కళాశాలకు స్వర్ణోత్సవ వేడుకలు జరగడం ఆ కార్యక్రమానికి తాను హాజరవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. రిమ్స్ డైరెక్టర్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన డాక్టర్ బందెల అంజయ్య మాట్లాడుతూ ఇక్కడ పాఠశాల, కళాశాలలో చదవడం నిజంగా ఎంతో అదృష్టమని కళాశాల అధ్యాపకులు ప్రతి విద్యార్థి పూర్తిగా చదువుల వైపు దృష్టి కేంద్రీకరించే విధంగా చర్యలు తీసుకొని విద్యార్థుల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర మహిళ బాలికల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి మాట్లా డుతూ ఇటువంటి సంబరాలు చూసినప్పుడు ప్రతి ఒక్కరూ తమ బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకుంటారని అన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యుడు బిఎన్ విజయకుమార్ మాట్లా డుతూ కడియాల యానాదయ్య జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల జూబ్లీ ఉత్సవాల

### ఆపాత మధురాలు నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు


వేడుకలకు పలువురు పూర్వ విద్యార్థుల హాజరయ్యారని వీరందరు సహకరించి పాఠశాల ఉన్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ముందుగా పూర్వ విద్యార్థులు పలువురు పాఠశాలలో తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు ప్రతి అరగంటకు సాంస్కృతిక నృత్యాలు, జానపద గేయాలకు స్టెప్పులేస్తూ ఆహుతులను అలరిం చారు. పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దిరెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ ఇదే కళాశాలలో చదివి ఈ పాఠశాలకు ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా 28 సంవత్సరాలపాటు పనిచేశానన్నారు. ఆయన హయాంలోనే పాఠశాల స్వర్ణోత్సవాలను ఇప్పుడు వజ్రోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో 35 బ్యాచ్ల విద్యార్థులు సుమారు 3800 మంది హాజరయ్యారు. ఇదే పాఠశాలలో 1989 వరకు ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి సుద్ధపల్లి సుధాకర్ (అన్నదాత సుఖీభవ) హాజరైన వారందరికీ మూడున్నర లక్షల పైగా ఖర్చు చేసి అందరికీ భోజన వసతి సౌకర్యాలు కల్పించారు. పూర్వ విద్యార్థులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు పాఠశాల అధ్యాపక బృందం తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేకాట జూదారులు అరెస్ట్

బాపట్ల రూరల్ మేజర్ న్యూస్: బాపట్ల మండలం పుండ్ల గ్రామంలో పేకాట ఆడుతున్న 9 మంది జూదర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు రూరల్ సీఐ కె శ్రీనివాసరావు. జూదర్ల వద్ద నుండి 2 పేక సెట్లు 3150 డబ్బు స్వాధీన పారుచుకున్నారు. పక్క సమాచారంతో డీఎస్పీ ఆదేశాలతో దాడులు నిర్వహించామని తెలిపారు. రూరల్ ఎస్ఐ ఎం శ్రీనివాసులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తండ్రిని హతమార్చిన తనయుడు





దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని ఇండ్లచెరువు గ్రామంలో ఎస్సీ పాలెం చెందిన పైడిపోగు ఏసు(64) తనయుడు చేతిలో హత్యకు గురైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది కాలని వాసులు తెలిపిన వివరాల ప్రకారం ఆయనకు ఇద్దరు కుమారులు చిన్నవాడు మరియదాసు మద్యంకు బానిసై మద్యం మత్తులో డబ్బులు ఇవ్వలేదని తండ్రిని హతమార్చారు. సమాచారం అందుకున్న త్రిపురాంతపురం సిఐ జి.అస్సాన్, దొనకొండ ఇన్చార్జ్ ఎస్ఐ ఎం.శివ, డీఎస్పీ లక్ష్మీనారాయణ సంఘటన స్థలానికి చేరుకుని ముద్దాయిని కస్టడీలోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వాహనాల తనిఖీ



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో ఆదివారం సాయంత్రం బైకులను ఆటోలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన ప్రాణ నష్టం జరుగుతుందని హటోలలో పరిమితిని మించి ప్రయాణికులు ఎక్కించుకోవటం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అలాగే ప్రతి డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని బండి పత్రాలు ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించిన ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపడం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. అనంతరం ఈ చలానా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత




బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం యాజలి దమ్మనవారిపాలెం రోడ్డులో అక్రమంగా తరలిస్తున్న పబ్లిక్ డివైస్ సిస్టం బియ్యం రూరల్ పోలీస్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. మన్యం గోపి అనే వ్యక్తి దాదాపు 30 కింటాలు బియ్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకొని బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంచారు. ఈ ఘటన పై దర్యాప్తు చేసి వివరాలు సేకరించి కేసు నమోదు చేస్తామని తెలిపారు రూరల్ సీఐ కె శ్రీనివాసరావు.